


# నవభూమి

జిల్లా అనుబంధం

28 అక్టోబర్,2024 సోమవారం పేజీలు:8

www.epaper.navabhoomi.in

అర్హులైన ప్రతి ఒక్కరికి కాటమయ్య

# రక్షక కవచ కిట్ల పంపిణీ

❑ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

**బోనకల్, నవభూమి,అక్టోబర్ 27:** అర్హులైన ప్రతి ఒక్కరికి కాటమయ్య రక్షక కవచ కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు బోనకల్ మండలంలో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, చేప పిల్లల పంపిణీ, కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం భద్రత కిట్లను పంపిణీ చేశారు. ముందుగా తూటికుంట్ల





గ్రామంలో పర్యటించి తూటికుంట్ల నుండి గోవిందాపూర్ (ఎల్) వరకు సి.ఆర్.ఆర్. నిధులు 3 కోట్ల 95 లక్షల వ్యయంతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, బ్రాహ్మణ పల్లి గ్రామంలో రాపల్లి నుండి బ్రాహ్మణపల్లి వరకు 2 కోట్ల 45 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కలకోట గ్రామంలో ఆళ్లపాడు నారాయణ పురం రోడ్డు నుండి కలకోట నారాయణ పురం రోడ్డు వరకు ఒక కోటి 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బోనకల్ మండలంలోని రెండు లక్షల చేప పిల్లల పంపిణీలో భాగంగా కలకోట పెద్ద చెరువులో లక్ష ఇరవై ఒక్క వేల చేప పిల్లలను విడుదల చేయుటకు చేప పిల్లల పంపిణీ చేసి మంత్రి ప్రారంభించారు. కలకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం భద్రత కిట్లను ఉప ముఖ్యమంత్రి పంపిణీ చేసి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి కాటమయ్య కవచ రక్షక కిట్లను అందించడం జరుగుతుందని, గీత కార్మికుల క్షేమం గురించి, ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలోచించి కాటమయ్య రక్షక కవచ కిట్టును





రూపొందించడం జరిగిందని అన్నారు. అనంతరం చిరునోముల గ్రామంలో పర్యటించి 3 కోట్ల 20 లక్షలతో చిరునోముల నుండి డబ్బాకుపల్లి వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి ముదిగొండ మండలానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గణేష్, ప్రజా ప్రతినిధులు, బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి, ఎక్సైజ్ అధికారులు, గౌడ సంఘం ప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి.. భక్తకోటి

**భద్రాచలం-నవభూమిబ్యూరో:** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.

ఏ రోజున ఏ వేడుక ఉంటుందో ఇప్పటికే నిర్ణయించారు. 2025 జనవరి నుంచి డిసెంబరు వరకు నిర్వహించే వార్షిక ఉత్సవాల వివరాలను త్వరలో విడుదల చేసే క్యాలెండర్‌లో పేర్కొననున్నారు. 2024లో ఏ విధంగా ఉత్సవ వివరాలతో క్యాలెండర్ రూపొందించారో.. అదే రీతిలో ఆలయ వైదిక పెద్దల సహకారంతో ఈ ఏడాదీ తయారు చేస్తున్నారు. ప్రతిరోజు భద్రాచలంలో ప్రత్యేక పూజలు ఉంటాయి. ఆదివారం అభిషేకం, సోమవారం ముత్తంగి అలంకారం, బుధవారం తిరుమంజనం, శుక్రవారం స్వర్ణ కవచాల అలంకారం, శనివారం బంగారు తులసీ దళార్చన కొనసాగిస్తున్నారు. ఇవి కాకుండా అనుబంధ ఆలయాల్లోను వేడుకలు నిర్వహిస్తున్నారు. ఇందులో రామాలయంలో నిర్వహించే శ్రీరామ నవమి, ముక్కోటి ఏకాదశి ముఖ్యమైనవిగా భక్తులు భావిస్తుంటారు.

**ప్యాకెట్ క్యాలెండర్‌కు ఆదరణ..**

రామాలయం ఉత్సవ చిత్రాలతో తయారుచేస్తున్న క్యాలెండర్ ద్వారా ముకోటిపై విశేష ప్రచారం జరగ్గనుంది. పెద్ద సైజుతో పాటు ప్యాకెట్ క్యాలెండర్లను తయారుచేస్తే బాగుంటుందని భక్తులు సూచిస్తున్నారు. 2025 శ్రీరామ నవమి ముహూర్తం ఖరారైనప్పటికీ అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

**ఘనంగా ఏర్పాట్లు..**అధికారికంగా ప్రకటించనప్పటికీ.. ఈ ఏడాది డిసెంబరు చివరి నుంచి 2025, జనవరి 20 వరకు శ్రీ వైకుంఠ ఏకాదశీ ప్రయుక్త అధ్యయనోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. దశావతారాల దర్శనం, పగల్‌పత్తు, రాపత్తు, విలాసోత్సవాలు ప్రత్యేకం. 2025 జనవరి 9న గోదావరిలో హంస వాహనంలో రాములవారికి తెప్పోత్సవం జరగనున్నాయి. తెప్పోత్సవ లాంచీని హంస ఆకృతిలో తీర్చిదిద్దుతారు. వేడుకల్లో బాణసంచాకు బదులు లేజర్ వెలుగులను ఉపయోగిస్తే మరింత శోభ వస్తుంది. జనవరి 10న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వార దర్శన పూజలు చేయనున్నారు. అదే నెలలో సంక్రాంతి వస్తుంది. మొత్తం వేడుకలకు రూ.80 లక్షలను వెచ్చించే వీలుంది.



శీనన్న కబడ్డీ

# పోటీల ఏర్పాట్లు

❑ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా కబడ్డీ పోటీలు

❑ ప్రకాశం స్టేడియంలో ఏర్పాట్ల పరిశీలన-క్యాంప్ ఇంచార్జి దయాకర్ రెడ్డి

**కొత్తగూడెం అక్టోబర్ 27 నవభూమి ప్రతినిధి:** రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటిల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్న 10 పురుషుల, 6 మహిళా జట్లు పాల్గొంటున్నాయని పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి వస్తున్న క్రీడాకారులతో పాటు విఐపి లకు ఆతిథ్యం ఇస్తున్న కారణంగా ఏర్పాట్లు పక్కాగా చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం స్టేడియంలో జరుగుతున్న క్రీడల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం విద్యానగర్ లోని మంత్రి క్యాంప్ ఆఫీస్ లో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సాయంత్రం 4 గంటల నుండి 10 గంటలకు ఫ్లడ్ లైట్స్ వెలుగుల్లో సింథటిక్ మ్యాట్ లపై కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నామని, 30వ తేదీ మ్యాచ్ ముగింపు రోజు



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై బహుమతులను అందచేస్తారని వివరించారు. పోటీలను తిలకించే వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు బారికేడ్లు ఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడి అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, వైస్ ప్రెసిడెంట్ లేళ్ళ వెంకటరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, తూము చౌదరి, వూకంటి గోపాల్ రావు, ఐఎన్టీయూసీ రజాక్, పితాంబరం, పెద్దబాబు, కనకరాజు, సత్యనారాయణ రెడ్డి, పవన్, వాణిరెడ్డి, సత్యరెడ్డి, నాగా హేమ తదితరులు పాల్గొన్నారు

కత్తిపీటతో అన్నపై

# తమ్ముడి దాడి

**అశ్వారావుపేట-నవభూమిప్రతినిధి:** అన్నపై తమ్ముడు కత్తిపీటతో దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన అశ్వారావుపేటలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై యయాతిరాజు తెలిపిన వివరాల ప్రకారం..

పట్టణంలోని భగత్‌సింగ్ సెంటర్‌లో నివాసం ఉంటున్న పోతనబోయిన దినేశ్, అతని తమ్ముడు రవి ఆదివారం రాత్రి గొడవపడ్డారు. ఈ క్రమంలో అన్నపై తమ్ముడు ఇంట్లో ఉన్న కత్తిపీటతో దాడికి పాల్పడ్డాడు. అన్న దినేశ్ గొంతు, చెయ్యితో పాటు పలుచోట్ల గాయాలయ్యాయి. అధిక రక్తస్రావం కావడంతో బాధితుడు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. బాధితుడ్ని కుటుంబీకులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చర్యలు

- 5 సంవత్సరాలలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు
- ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో మహిళలకు ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పార్క్‌ల ఏర్పాటు
- ఆర్టిసి అద్దె బస్సులను మహిళా సంఘాల ద్వారా సరఫరాకు ప్రణాళిక
- తెలంగాణమహిళల ఉచిత ఆర్టీసీ ప్రయాణానికి రూ. 400 కోట్లు
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క మల్లు వెల్లడి
- సమీకృత జిల్లా కలెక్టరేట్ బస్ స్టాప్ షెల్టర్, స్త్రీ టి స్టాల్, లేడీస్ లాంజ్, ఉద్యోగుల భోజనశాల, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లను ప్రారంభించిన డిప్యూటీ సీఎం



**ఖమ్మం నవభూమి బ్యూరో, అక్టోబర్27:** రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళ పై తాము నిలదొక్కుకోవడమే లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన బస్ స్టాప్ షెల్టర్, స్త్రీ టి స్టాల్, కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన లేడీస్ లాంజ్, ఉద్యోగుల భోజనశాల, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభించారు. ఇందిరా మహిళా సంఘాల సభ్యులతో ఉప ముఖ్యమంత్రి ముచ్చటించారు. మహిళా సంఘాలకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలు, వడ్డీ లేని రుణాలతో ఎటువంటి వ్యాపారాలు చేస్తున్నారు, లాభసాటిగా నడపడానికి తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు బంద్ చేశారని, ఇందిరమ్మ రాజ్యం రాగానే మహిళలకు మరో సారి వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని పున: ప్రారంభించామని అన్నారు. వడ్డీ లేని రుణాలపై మహిళా సంఘాలకు సమాచారం అందించాలని, వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తుందని, మహిళా సంఘాల దగ్గర వసూలు చేయడానికి వీలు లేదని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. గతంలో మాదిరిగా మహిళా సంఘాలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. స్వయం మహిళా సంఘాలచే క్యాంటీన్ ఏర్పాటు చేశామని, దీనివల్ల మహిళలు కొంత ఆదాయం సంపాదించాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకున్నదని అన్నారు. మహిళలను మహాలక్ష్మి గా కొలుస్తామని, స్త్రీలను గౌరవించుకునే విధంగా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 48 గంటల్లో ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, టికెట్ ఖర్చులను ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తుందని అన్నారు. ప్రతి నెలా 400 కోట్ల రూపాయల ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కొరకు చెల్లిస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మహిళలచే ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఇండ్లలో వినియోగించే గ్యాస్ సిలిండర్ కు సబ్సిడీ పై 500 రూపాయలకే సరఫరా చేస్తున్నామని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం బాగు పడుతుందని ప్రభుత్వం భావించి వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టిందని అన్నారు. మహిళలకు అందించే రుణాలతో వ్యాపార యూనిట్లను







ఏర్పాటు చేయడం వల్ల మంచి లాభాలు వస్తాయని అన్నారు. జుజ్జుల్ రావుపేట కు చెందిన రాణి, తన వ్యవసాయ క్షేత్రంలో చేపలు, రొయ్యల చెరువు, పాడి, నాటుకోళ్ల ఫారం, గొర్రెల పెంపకం, కూరగాయలు, సేంద్రీయ వరి సాగులు చేపట్టి, నెలకు 2 లక్షల పైగా కలెక్టర్ కంటే ఎక్కువ ఆదాయం వస్తుందని, ఇంకో 4 గురిని పనిలో పెట్టుకొని, ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం మహిళా సంఘాలకు 20 వేల కోట్ల పైగా వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇప్పించడం జరుగుతుందని, రాబోయే 5 సంవత్సరాల్లో లక్ష కోట్లు అందిస్తామని దీనికి పూర్తి స్థాయిలో ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుందని అన్నారు. మహిళలు తీసుకున్న రుణాలతో పెట్టుబడులు పెట్టి వ్యాపారాలు చేయాలని, దీనికోసం అవసరమైన శిక్షణ, తోడ్పాటును కూడా ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గ పరిధిలో మహిళలకు ప్రత్యేకంగా చిన్న, చిన్న పరిశ్రమలు ఏర్పాటుకు ఎం.ఎస్.ఎం.ఈ. పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, స్థలాల ఎంపిక జరుగుతుందని, అక్కడ రోడ్లు, కరెంట్, డ్రైన్ మొదలగు మౌళిక సదుపాయాలు ప్రభుత్వమే కల్పిస్తుందని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసే పరికరాలకు మార్కెట్ కూడా ప్రభుత్వమే కల్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మహిళల నుంచి ప్రతిపాదనలు వస్తే మరో ఐదు వేల కోట్ల రుణాలు వడ్డీ లేకుండా









అందించాలని ప్రభుత్వం బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేసిందని, ఈ అవకాశాలను మహిళలు అందిపుచ్చుకోవాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ, సెర్ప్ సిబ్బంది ప్రభుత్వ లక్ష్యాలను అర్థం చేసుకొని గ్రామస్థాయి వరకు తీసుకొని వెళ్లి ప్రతి గ్రూపు సభ్యులకు అర్థమయ్యేలా వివరించాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ మహిళల అభివృద్ధి ఉండాలని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆర్టీసీ కు లాభాలు వస్తున్నాయని, కొత్త బస్సులు అవసరం అవుతున్నాయని, మహిళా సంఘాల సభ్యుల గ్రూప్ ల ద్వారా బస్సులు కొనుగోలు చేసి, కొనుగోలుకు ప్రభుత్వమే రుణాలు అందజేసి, అట్టి బస్సులు ఆర్టీసీకు అద్దెకు ఇచ్చే ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు వివరించారు భవిష్యత్తులో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో కూడా మహిళలకు భాగస్వామ్యం కల్పిస్తామని అన్నారు. మధిరలో ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వానికి ఎక్కడ ఏ అవకాశం వచ్చినా మహిళలకు ఆదాయం సమకూర్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. మన జిల్లాలో వ్యవసాయ ఆధారితం అధికంగా ఉంటారని, మన దగ్గర పండే పంటలకు అనుగుణంగా చిన్న, చిన్న పరిశ్రమల ఏర్పాటుకు కూడా ప్రణాళికలు తయారు చేస్తున్నామని, ఇందులో కూడా మహిళలను భాగస్వామ్యం చేయనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో మహిళా సంఘాల సభ్యులచే మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేశామని, దీని వల్ల 14 మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. మన జిల్లాలో స్త్రీ టీ స్టాళ్లను బస్టాండ్, రైల్వే స్టేషన్ మొదలగు జనసంచారం గల ప్రదేశాలలో ఏర్పాటు చేశామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని మాట్లాడుతూ, ప్రభుత్వ తోడ్పాటుతో మహిళా సంఘాలు బలపడి, ఆర్థిక పరిపుష్టిని సాధిస్తాయన్నారు. జుజ్జుల్ రావుపేటకు చెందిన రాణి, తమకు చెందిన భూమిలో 6 లక్షల రుణం తీసుకొని, చేపల, రొయ్యల చెరువు, పాడి, గొర్రెల పెంపకం, సేంద్రీయ వరి, కూరగాయల సాగు, నాటు కోళ్ళ పెంపకం తదితరాలు చేపట్టి, నెలకు సుమారు 2 లక్షలు సంపాదిస్తున్నట్లు, మరో 4 గురికి పని చూపి, ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు విధిగా పాటించాలి




**గార్ల, నవభూమి, అక్టోబర్ 27:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలనే వ్యక్తులు విధిగా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని గార్ల,బయ్యారం సిఐ బి. రవి కుమార్ సూచించారు. గార్ల పోలీస్ స్టేషన్ లో ఆది వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. దీపావళి పర్వదినం సందర్భంగా ప్రతి పౌరుడు మొక్క నాటి భావి తరాలకు ఆదర్శం నిలవాలని కోరారు. దుకాణదారులు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరని, అనుమతి లేకుండా షాపు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో గార్ల ఎస్ ఐ జీనత్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగంపై రైతుల అవగాహన ఉండాలి



**గార్ల, నవభూమి, అక్టోబర్ 27:** విద్యుత్ వినియోగం, విద్యుత్ ప్రమాదాల నివారణ పై రైతులు అవగాహన కలిగి ఉండాలని ట్రాన్స్ కో మహబూబాబాద్ డీఈ విజయ్ కుమార్ రైతులకు సూచించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గార్ల మండలం మర్రి గూడెం గ్రామంలో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని, షాక్ తగలకుండా ఎర్త్ కనెక్షన్లు, ఆటోమేటిక్ ట్రాక్టర్లు వినియోగంతో పాటు ట్రాన్స్ఫారాలను ఏర్పాటు చేసుకోవాలని రైతులను కోరారు. ట్రాన్స్ఫార్మర్ల ల్లో ఏదైన సమస్య వస్తే మండల విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని,938 రూపాయలకే నూతన విద్యుత్ కనెక్షన్ మంజూరు చేస్తున్నారని ప్రతి వినియోగదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజయ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ మహేందర్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొర్లపాటి శుభకార్యంలో లింగం రాంబాబు

**చింతకాని, నవభూమి, అక్టోబర్ 27:** మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన కొర్లపాటి అంజయ్య , జ్యోతి దంపతుల కుమార్తెలు నాగరాణి, భాను శ్రీ ఓణీల వేడుక కార్యక్రమానికి చింతకాని మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు హాజరైనారు. చిన్నారులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పెరిక నాగేశ్వరరావు, పందిళ్ళపల్లి మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం, గాంధీనగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగూరి రమేష్, గాంధీనగర్ రిటైర్డ్ ఆర్మీ గురిగంటి వీరస్వామి, మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున ,శీలం బలరామకృష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు చట్టు వెంకటేశ్వర్లు , ఎస్.కె అలీమ్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధనకు పునరంకితం కావాలి



**గార్ల, నవభూమి, అక్టోబర్ 27:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు పునరంకితం కావాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య ప్రజలను కోరారు. గార్ల మండలం పెద్ద కిష్టాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం చిన్న బంజర గ్రామంలో ప్రజలు విశ్రాంతి తీసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు బానోతు మోతీలాల్ అందించిన బల్లాలను గ్రామంలోని ప్రధాన కూడళ్లల్లో ఏర్పాటు చేయించారు. సామాజిక దృక్పథం మోతీలాల్ సేవలను ఎమ్మెల్యే కనకయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దనియాకుల రామారావు, మాజీ జడ్పీటీసీ జాటోతు ఝాన్సీ లక్ష్మి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్ రెడ్డి, తాళ్ళపల్లి కృష్ణ గౌడ్, గంగావత్ రాంసింగ్, మన్నేపల్లి సైదయ్య, భూక్యా నాగేశ్వరరావు, శీలం శెట్టి ప్రవీణ్ కుమార్,కట్ట శ్రీనివాస్, బానోతు రవి, హాతీరాం, సుందర్, తదితరులు పాల్గొన్నారు.

# కందిపాడు గ్రామంలో సరైన వైద్యం అందక మహిళ మృతి





**చర్ల అక్టోబర్ 27 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కందిపాడు గ్రామం గత 15 రోజుల నుండి విష జ్వరాలతో పోరాడుతున్న ఆదివాసీలు పట్టించుకోని అధికారులు సుమారు పది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా జ్వరాలతో తీవ్ర మంచినీళ్ల సమస్యతో సతమతమవుతున్న ఆదివాసి ప్రజలు కన్నెత్తి కూడా చూడని అధికారులు. మెడికల్ క్యాంపులు పెట్టినా కానీ ప్రయోజనం లేని వైద్యం తీవ్ర జ్వరంతో శనివారం ఉదయం మడివి శైలజ మృతి చెందగా మరో మూడు కుటుంబాలకి డెంగ్యూ జ్వరంతో ఉన్నారని కుటుంబ సభ్యులు వెల్లడించారు. కానీ కందిపాడు ప్రజలకు వైద్యం అందని ద్రాక్షాల మారుతుంది. చర్ల మండలానికి కూతవేటు దూరంలో ఉన్న కందిపాడు గ్రామంలో సుమారు 60 కుటుంబాలు నివసిస్తున్నాయి. పక్కనే తాళి పేరు రిజర్వాయర్ ఉన్న కానీ తాగడానికి గుక్కెడు నీళ్లు రావు మిషన్ భగీరథ పైపులు మాత్రం వేశారు. కానీ నీళ్లు రావు బోరింగ్ చేతి పంపుల ద్వారా నీళ్లు తాగడం వల్ల మాకు అనారోగ్యం ఏర్పడిందని కొందరు స్థానికులు వెల్లడించారు గ్రామపంచాయతీ వారు కనీసం దోమల మందు పిచికారి చేయాలని బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని రోడ్డు సౌకర్యం సరిగా లేదని మా కందిపాడు గ్రామం పై ఇంత చిన్నచూపు ఎందుకని ఆదివాసీలు అంటే అధికారులకు చులకనగా చూడటం ఎందుకు అని గ్రామస్తులు అధికారులను ప్రశ్నించారు. ఇక్కడ సుమారు 20 సంవత్సరాల క్రితం చతిస్గడ్ రాష్ట్రం నుండి వచ్చి ఇక్కడ జీవనం ఏర్పరచుకొని మా పూర్తి డేటా తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని అన్నారు. ఇకనైనా అధికారులు మా గ్రామం పై కనికరం చూపి మాకు మంచి వైద్యం త్రాగునీరు రోడ్లు తదుపరి ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని గ్రామస్తులు అధికారులను కోరుచున్నారు

## డిఏ ప్రకటించినందుకు ఉప ముఖ్యమంత్రి

# భట్టి విక్రమార్కకు ఉద్యోగుల కృతజ్ఞతలు



**ఖమ్మంనగరం, నవభూమి,అక్టోబర్27:** ఖమ్మంలో ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసి కృత్ఞతలు తెలిపిన ఉద్యోగ జెఏసి నేతలు క్లిష్టసమయంలో సైతం ఉద్యోగులపై మమకారంతో డి ఏ ప్రకటించినందుకు గాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కు ఉద్యోగ సంఘాల నేతలు కృత్ఞతలు తెలిపారు. ఆదివారం ఖమ్మం పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయంలో ఉద్యోగ సంఘాల నేతలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా ఉద్యోగుల గురించి ఆలోచించిన ప్రభుత్వం నిజంగా ఉద్యోగ పక్షపాతీ అని అన్నారు. ఆర్థిక మంత్రిగా ఉద్యోగుల బాగోగులు అలోచించి డి ఏ ప్రకటించడం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నది సాహసోపేపేత నిర్ణయమని నేతలు పేర్కొన్నారు. ఇందుకు రాష్ట్ర జె ఏ సి అధ్యక్షులు మారం జగదీశ్వర్ సైతం హర్షం వ్యక్తం చేశారాన్నారు. అలాగే నవంబర్ 3వ తేదీన ఖమ్మం లో జరిగే సకల ఉద్యోగుల సమ్మేళనం, వనసమారాధన కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర జేఏసీ వైస్%జీ% చైర్మన్ దేవరకొండ సైదులు, టీజీఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీఓస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్, గంగవరపు బాలకృష్ణ, కొమరగిరి దుర్గాప్రసాద్, తాల్లూరి శ్రీకాంత్, ఎర్రా రమేష్, ఆంజనేయులు, పెద్దినేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు, రుక్మారావు, శంకర్, అస్లాం, మట్టా శ్రీను, తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగులంతా మా కుటుంబసభ్యులే రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఉద్యోగి యోగక్షేమాలు చూడటం మా ప్రభుత్వ భాద్యత అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులందరూ మా కుటుంబ సభ్యులని అన్నారు. కేవలం డి ఏ లే కాకుండా ప్రతీ సమస్యను పరిష్కరిస్తామన్నారు.

# పాము కాటుకు గురైన యువతి







**చంద్రుగొండ అక్టోబర్ 27 నవభూమి:** వ్యవసాయకూలీ పనులు చేస్తున్న యువతిని పాము కరచిన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తిప్పనపల్లి పంచాయతీ మహ్మద్ నగర్ గ్రామానికి చెందిన సయ్యద్ వలీ కుమార్తె సయ్యద్ వహీద గ్రామస్తులతో కలిసి వ్యవసాయ కూలీ పనుల కోసం ఆటోలో వెంకటియాతండా గ్రామానికి వెళ్లింది. వ్యవసాయ పనుల్లో భాగంగా పత్తి చేసులో పత్తి తీస్తుండగా పాము ప్రమాదవశాత్తు యువతి వహీద కాలుపై కాటు వేసింది. గ్రామస్తుల సమాచారం మేరకు 108 వాహనంలో చంద్రుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైనా వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ యువతి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# మృతుని కుటుంబానికి జేవీడి అధినేత ఆర్థిక సాయం



**కొణిజర్ల నవభూమి అక్టోబర్ 27-** మృతుని కుటుంబానికి ప్రముఖ వ్యాపారవేత్త, జేవీడి అధినేత డాక్టర్ కుంచపు రాంబాబు ఆర్థిక సాయం అందించారు. మండల పరిధిలోని మంగాపురం గ్రామానికి చెందిన షేక్ జానీ కుమారుడు జావీద్ ఇటీవల తీగల బంజర గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆదివారం జరిగిన దశదిన కార్యక్రమంలో సందర్భంగా రాంబాబు 20000 రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు భూక్యా మీటు నాయక్, షేక్ దాదాసాహెబ్, కట్టా రాంబాబు లెనిన్ బాబు కృష్ణా ర్జున రావు, అజయ్ కుమార్, లవకుశ ఉద్దండు జమీల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి




**కొత్తగూడెం అక్టోబర్ 27 నవభూమి ప్రతినిధి:** సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఘనంగా ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ డే వేడుకలు

■ **ఇద్దరు అధికారులకు ఘనంగా సన్మానం**




**కొత్తగూడెం అక్టోబర్ 27 నవభూమి ప్రతినిధి:** ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఎస్జీఎఫ్) 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఫెలోషిప్ డే ను ఆదివారం లక్ష్మీదేవిపల్లి మండలం లోని సెంట్రల్ పార్కులో ఘనంగా జరుపుకున్నారు. ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాసిం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు సంఘం వెంకట పుల్లయ్య, సింగరేణి ఎడ్యుకేషన్ సెక్రటరీ గుండా శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా హాజరుకాగా, వారిద్దరిని ఘనంగా సన్మానం చేశారు. కేక్ కట్ చేశారు. ఎస్ జి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ( సింగరేణి రిటైర్డ్ అధికారి ),సీడీపీఓ కనకదుర్గ, కోశాధికారి చిట్టిమల్ల బ్రహ్మం చారి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డింపుల్ శర్మ బొడ్డు శ్రీనివాస్, విజయకుమార్ శనగ రామచందర్, ఉమెన్స్ గిల్డ్ భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ నూరి మెహరున్నిసా,కోశాధికారి సోనా, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం. జ్యోతిరాణి, నసీం పాషా, జరీనా బీ, ఉమాకిషోర్, కవిత, న్యాయవాది అడపాల మహాలక్ష్మి, కుమారి, ఛాయాదీక్షిత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి: చైతన్యవంతంగా ఉండాలి

■ **కాంగ్రెస్ యువజన సదస్సులో**

■ **అటవీశాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య యువతకి దిశా నిర్దేశం**






**దుమ్ముగూడెం అక్టోబర్ 27 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం లోని గంగోలు గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమాచినేని వినీల్ ఆధ్వర్యంలో జరిగిన యువజన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సభ లో యువత ని ఉద్దేశించి ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ పొదెం వీరయ్య యువతని ఉద్దేశించి మాట్లాడారు. యువత రాజకీయాల్లో చైతన్యవంతంగా ముందుకు వచ్చి నడవాల్సిన అవసరం ఎంతైన ఉంది సమాజంలో ఉన్న రుగ్మతలను పోగొట్టి సమజాలం లో ఉన్న చెడు తో పోరాడాల్సిన భాద్యత యువత చేతుల్లోనే ఉంది ఒక జాతి నిర్మాణంలో యువత పాత్ర చాలా విశిష్టమైన స్థానం మన భవిష్యత్ తరాలను నిర్ణయించేది ఈ వయసులో మీరు చేసే మంచి చెడులే ఈ నాటి యువతకు చదువు పరంగా సాంకేతిక పరంగా ఎంతో అందిపుచ్చుకొని ముందుకు సాగె అవకాశం ఉన్నాది. మా రోజుల్లో చదువుకోవడం కోసం బడికి వెళ్ళడానికి 5,6 కిలోమీటర్లు కాలినడకన వెళ్లి చదువుకొనే వాళ్ళం ఈ రోజు సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందింది అంటే ఆర చేతిలోని ఫోన్లోని సమస్తం ఆందుబాటులోనికి వచ్చింది. ఇంత సాంకేతికత అందిపుచ్చుకున్న మీరు మీ మేధస్సుని మీ శక్తిని జాతి నిర్మాణం కొరకు, మంచి సమాజం నిర్మించాలి అని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిర్యాల రవి కుమార్ టీపీసీసీ మెంబెర్ నల్లపు దుర్గా ప్రసాద్, టీపీసీసీ మెంబెర్ చందా సంతోష్, శీలపు అప్పల రెడ్డి, స్వామి పాల్గొన్నారు

# డ్రగ్స్ మత్తు పదార్థాలపై పిల్లలకు అవగాహన కల్పించాలి



**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 27 :** డ్రగ్స్, మత్తు పదార్థాలపై పిల్లలకు అవగాహన కల్పించడం ద్వారా సత్ప్రవర్తన కలిగిన వారిగా తీర్చిదిద్దాలని సమాచార హక్కు చట్టం యాక్టివిస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుగులోత్ భావుసింగ్ నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలో సమావేశ నిర్వహించారు. మంచి సత్ప్రవర్తన కలిగిన యువతను సమాజానికి అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల వచ్చే కష్టనష్టాలను వివరించాలన్నారు. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ నేరాల సంఖ్య పెరుగుతుందన్నారు. సెల్ఫోన్ వాడకాల్లో జాగ్రత్తలు పాటించాలన్నారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం అన్నారు. చదువుకున్న యువత బాధ్యతగా ప్రవర్తించాలన్నారు.ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో అవినీతి అక్రమాలు పెరిగాయన్నారు.అవినీతి రహిత సమాజాన్ని ఏ విధంగా చూడగలమన్నారు. యువతలో మార్పు రావడం ద్వారా నీతివంతమైన సమాజాన్ని నిర్మించవచ్చున్నారు. నేటి సమాజంలో మహిళలకు, బాలికలకు రక్షణ కరువైందన్నారు. యువతలను వేధించే వారిలో యువకుల సంఖ్య ఎక్కువగా ఉందన్నారు.మహిళా రక్షణ చట్టాలపై పౌరులకు అవగాహన ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనాల సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. యువత మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనాలను ఉపయోగిస్తున్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్నవారు అర్ధయస్కులు అవుతున్నారన్నారు.

మోటార్ వెహికల్ చట్టాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఆర్టీఐ చట్టం పై అవగాహన ఉంటే సమాజంలో జరిగే అన్యాయాలను విలువలు తీసుకురావచ్చున్నారు. యువతీ, యువకులు ఈ చట్టాలపై అవగాహన కొరకు సదస్సులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరికి చట్టాల గురించి తెలియజేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం ముందు సామాన్యులకు సమాచారం తెలుసుకునే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ శివ, రాష్ట్ర ట్రెజరీ ఖాజా, రాష్ట్ర కమిటీ మెంబర్ జొన్నలగడ్డ వెంకటేష్, ఉమ్మడి ఖమ్మం జిల్లా గుగులోత్ బావుసింగ్ నాయక్, ఉపాధ్యక్షులు బానోతు నందు నాయక్, జనరల్ సెక్రెటరీ నాగరాజు, చింతకాని మండలం ప్రెసిడెంట్ అశోక్, ఖమ్మం రూరల్ అధ్యక్షులు వీరబాబు, ముదిగొండ మండల్ అధ్యక్షులు శ్రీరామ్, జనరల్ సెక్రెటరీ బాలరాజు, సింగరేణి మండలం అధ్యక్షులు నాగార్జున, జనరల్ సెక్రెటరీ అజయ్, వైస్ ప్రెసిడెంట్ రాంబాబు, జాయింట్ సెక్రెటరీ నగేష్, సమాచార హక్కు చట్టం యాక్టి విస్ట్ సొసైటీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామవరం ఖబరస్తాన్ ఈద్గా అధ్యక్షులుగా ఎస్ కె ఫహీమ్ దాదా



**కొత్తగూడెం అక్టోబర్27 నవభూమి ప్రతినిధి:** రామవరం లోని 5 మసీదులు జామా మజీద్, మదీనా మజీద్, జంజం మజీద్, మజీద్ ఏ రహీం ఖురేషి, మజిదే ఆలీ, కలిసి ఖబర్స్తాన్ మరియు ఈద్గా 25మందితో కమిటీని ఎంచుకోవడం జరిగింది. ఈ యొక్క కమిటీ అధ్యక్షులుగా ఎస్ కె, ఫహీమ్ దాదా ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం ఫహీమ్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఖబర్స్తాన్ మరియు ఈద్గాను మరింత అభివృద్ధి చేసే విధంగా ఈ కమిటీ పని చేస్తుందని, సాయంత్రం వేళల్లో మృతదేహాన్ని కబరిస్తాన్ తీసుకెళ్లినప్పుడు ఒక్క లైటు లేక రామవరం ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎమ్మెల్యే గారితో మరియు అధికారులతో మాట్లాడి ఇటువంటి సమస్యలు ఎన్ని ఉన్నా పరిష్కరిస్తామని ఖబర్స్తాన్ మరియు ఈద్గా రోడ్లు స్ట్రీట్ లైట్లు, పోల్స్, ఇంకా సమస్యలు ఏదైతే ఉన్నాయో కమిటీ సభ్యులతో కలిసి సమస్యలు పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఈ యొక్క కమిటీ జనరల్ సెక్రెటరీగా, రసూల్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్, శమియుద్దీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఉస్మాన్, ట్రెజరర్ జావిద్, మరో 20 మందితో ఈ కమిటీ ఎన్నుకోబడింది. ఈ కార్యక్రమంలో ఖాసీం కురేసి, అజ్మత్ పాషా, ఉస్మాన్, జాకీర్, సత్తార్, అంకుష్, మక్బూల్ బాషా, ఖయ్యుమ్, హనీఫ్, జలీల్, అజీజ్, జానీ, పాషా, మైను, రసూల్, షౌకత్, గౌస్, మౌలానా, మసూద్, మునవర్, కమార్, అక్బర్, సలీం, అస్లాం, తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యుత్, పారిశుద్ధ్యం చేపట్టండి

### దీపావళి పండుగ సందర్బంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగింకచొద్దు

### స్మశానవాటికలో పారిశుద్ధ్యం, విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేయండి

### మున్సిపల్, గ్రామపంచాయతి శాఖల అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం అక్టోబర్ 27 నవభూమి ప్రతినిధి:** దీపావళి పండుగ పర్వదినంగా కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, గ్రామాలను విద్యుత్ సౌకర్యంతోపాటు పారిశుద్ధ్య నిర్వహణ విస్తృతంగా చేపట్టణాలని, స్మశానవాటికలో పారిశుద్ధ్యం, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం మున్సిపల్, గ్రామపంచాయతి, అగ్నిమాపక శాఖా అధికారులకు ఫోన్ ద్వారా తగు సూచనలు చేశారు. ప్రతి బస్తీలో, గ్రామంలో మరమ్మతులకు గురైన విద్యుత్ దీపాలను గుర్తించి తక్షణమే పునరుద్ధరణ చేపట్టణాలని, కొత్తగూడెం, మున్సిపల్ ప్రధాన రహదారిలో విద్యుత్ దీపాలు, సెంటర్ లైటింగ్ విధానాన్ని సరిచేయాలని, ప్రధాన రహదారిలో గ్రామాల్లో విద్యుత్ దీపాలను సరిచేయాలని, గామాల్లో, విధుల్లో విద్యుత్తుతోపాటు, పారిశుధ్యం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా మృతుల కుటుంబాలు పెద్దల పండుగ నిర్వహించుకునేందుకు వందలాదిగా స్మశానవాటికలు వెళతారని, స్మశానవాటికలు శుభ్రం చేసి విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేయాలని సూచించారు. అగ్నిమాపక అధికారులు ప్రమాదాల నివారణకు అప్రమొత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగిన ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

# సమష్టిగా పని చేద్దాం: అత్యధిక సభ్యత్వాలు చేద్దాం

### ■ బిజెపి జిల్లా అధ్యక్షుడు రంగాకిరణ్





**కొత్తగూడెం అక్టోబర్ 27 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం జిల్లా బీజేపీ పార్టీ జిల్లా కార్యాలయం లో సభ్యత్వ నమోదు -2024 కార్యక్రమం కు సంబంధించి ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు రంగాకిరణ్ మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాలో బీజేపీ సభ్యత్వాలకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది అని అన్నారు. మిగిలిన రాజకీయ పార్టీ ల లాగ రకరకాల ఆశలు చూపి సభ్యత్వ నమోదు బీజేపీ పార్టీ చెయ్యదు అని అన్నారు. ఈ దేశం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్ని రాష్ట్రాల్లో పార్టీ లకు అతీతంగా ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న మోడీ ని ప్రపంచమే ఈ రోజు మెచ్చుకుంటుంది అని అన్నారు. సభ్యత్వ నమోదు లో పూర్తి ఏజెన్సీ, అడవి ప్రాంతం జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో అనుకున్న స్థాయి లో పార్టీ సభ్యత్వ నమోదు కావడం వెనుక బీజేపీ పార్టీ నాయకుల కార్యకర్తల సమిష్టి కృషి ఉంది అని అన్నారు. ముఖ్యంగా ఇతర పార్టీ ల ఒత్తిడి బెదిరింపులను సైతం లెక్క చెయ్యకుండా పార్టీ సభ్యత్వ నమోదు లో పాల్గొంటున్న మండల అధ్యక్షులకు, ముఖ్య నాయకులకు అభినందనలు అని అన్నారు. సుమారు నాలుగు వందల పై చిలుకు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన నరేంద్ర మోడీని ఈ దేశ ప్రజలు వరుసగా మూడొవసారి ప్రధాన ని చేశారు .ఏ పార్టీ లో లేని విధంగా ఒక్క బీజేపీ పార్టీ లో మాత్రమే కార్యకర్త ల కు అత్యున్నత పదవులు ఇచ్చే పార్టీ బీజేపీ అని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల తో పోటీ పడి అభివృద్ధి చేస్తున్న మోడీ కి మనం అందరం మద్దతు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా పార్టీ లో ప్రతి నాయకుడు కనీసం వంద సాధారణ సభ్యత్వాలు పై చిలుకు చెయ్యాలని వంద సాధారణ సభ్యత్వాలు చేసిన ప్రతి ఒక్కరికి పార్టీ క్రియాశీల సభ్యత్వం వస్తుందని అన్నారు భద్రాద్రి జిల్లా లోని ప్రతి నాయకుడు మిగిలిన ఈ నాలుగు రోజుల్లో వ్యక్తి గత పనులను సైతం పక్కన పెట్టి సభ్యత్వ కార్యక్రమం లో పాల్గొని పార్టీ పటిష్ఠతకు కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ పొనిశెట్టి వెంకటేశ్వర్లు,కో కన్వీనర్ లు కొలికపోగు ముసలయ్య,బైరి నిర్మల,సభ్యత్వ మానిటరింగ్ కమిటీ సభ్యులు కుంజా ధర్మ,కొదమసింహ పాండురంగ చార్యులు,ఓబీసీ జిల్లా మాజీ అధ్యక్షులు ఆకుల నాగేశ్వరావుగౌడ్ ,గొట్టిపోళ్ల శ్రీనివాస్ (అశ్వారావు పేట కన్వీనర్) జిల్లా కార్యదర్శి నోముల రమేష్,గొడుగు శ్రీధర్ (కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు),భూక్యా రాజేష్ నాయక్ (సుజాత నగర్ మండల అధ్యక్షులు), మాలోత్ గాంధీ(లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు ), పోలోజు క్రాంతి (పాల్వంచ మండల అధ్యక్షులు), బండారి చందు(అశ్వారావు పేట మండల అధ్యక్షులు)గుగులోత్ శంకర్ (ములకలపల్లి మండల అధ్యక్షులు), బాలకిరణ్ (అన్నపరెడ్డి పల్లి మండల అధ్యక్షులు,బడే రమేష్ (చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శి), మాదారపు లక్ష్మణ్ (పాల్వంచ పట్టణ ప్రధాన కార్యదర్శి), రంగు లక్ష్మణ్ (చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శి), మాలోత్ ప్రశాంత్(గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి), భూక్యా రాంపండు (చంద్రుగొండ మండల ప్రధాన కార్యదర్శి )బానోత్ రాజేష్, ఇంద్ర సేన నాయక్,రామారావు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి




**టేకులపల్లి అక్టోబర్ 27 నవభూమి ప్రతినిధి :** టేకులపల్లి, సింగరేణి కెఓసి ప్రాజెక్ట్ పిఓ కార్యాలయ ఆవరణలో కాంట్రాక్ట్ కార్మికుల మాస్టర్ అడ్డా వద్ద జరిగిన సమావేశంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) యూనియన్ అనుబంధ సంస్థ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు 2017లో పెంచారని, గత ఏడు సంవత్సరాల కాలంలో కార్మికుల జీతాలు పెంచలేదన్నారు. గత పది సంవత్సరాలు పరిపాలన చేసిన కేసీఆర్ అన్ని రకాల కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచి, సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు లేరని అబద్ధాలు మాట్లాడిన కెసిఆర్ కు సింగరేణిలో తగిన గుణపాఠం కాంట్రాక్టు కార్మికులు చెప్పారన్నారు. ప్రజా పాలన అందిస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం కాలం కావస్తుంది, కాంట్రాక్ట్ కార్మికులందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేతనాలు పెంచుతారని గంపెడాశతోఎదురుచూస్తున్నారని
కాలయాపన చేయకుండా వెంటనే సింగరేణిలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. 2012 నవంబర్లో 8వ వేతన ఒప్పందం చర్చల్లో కోల్ ఇండియా వేతన ఒప్పందం హైపవర్ కమిటీ వేతనాలైనా, జీవో నెంబర్ 22 కు గెజిట్ చేసి వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.
ఈ సమావేశంలో టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుపుల సుందర్, మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న, ధ్రువ కుమార్, యాకూబ్ పాషా, సైదులు, వేణు, రామ్ కుమార్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, బాలు, నరేష్, రవి, రాజశేఖర్ పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు జయప్రదం చెయ్యండి

### ■ సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా




**కొత్తగూడెం అక్టోబర్ 27 నవభూమి ప్రతినిధి:** ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ వేడుకలు జిల్లా మొత్తం ఘనంగా జరపాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె.సాబీర్ పాషా విజ్ఞప్తి చేశారు. ఆదివారం కొత్తగూడెం శేషగిరిభవన్ లో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య అధ్యకతన నిర్వహించిన సమావేశం లో పాల్గొన్న సాబీర్ పాషా మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం లో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిన చరిత్ర ఘనమైనది అని ఏఐటీయూసీ లో లాల లజపతి రాయ్, నెహ్రు, వివి గిరి, సుభాష్ ఛంద్ర బోస్, సరోజని దేవి, భగత్ సింగ్, డాంగే, ఇంద్ర జిత్ గుప్తా. బర్ధన్, గురుదస్ దాస్ గుప్తా. లాంటి గొప్ప వారు ఏఐటీయూసీ లో నాయకత్వం వహించారు అని అన్నారు ఈ సమావేశం లో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31 న ఏర్పాటు జరిగిన తర్వాత కార్మికులు కు అనేక సంక్షేమ చట్టాలు,హక్కులు, సాధించిన ఏఐటీయూసీ 104 ఏళ్ళు పూర్తి చేసుకొని 105 ఏళ్ల ఆవిర్భావ వేడుకలు కు సిద్ధం అవుతుంది అని జిల్లా మొత్తం అన్ని కార్మిక అడ్డలు వద్ద జెండా ఆవిష్కరణ లు చెయ్యాలి అని కార్యకర్తలు కు విజ్ఞప్తి చేశారు. మోడీ ప్రభుత్వం కార్మికులు పొరాడి సాధించిన 29 చట్టాలు ని 4 కోడ్ లుగా మార్చి హక్కులు లేకుండా యాజమాన్యం లకు తొత్తు లుగా చట్టాలు మార్పులు చేశారు అని ఆరోపించారు. ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా నాయకులు కడారి వెంకటేశ్వర్లు, ఆర్ లక్ష్మి నారాయణ. సలిగంటి శ్రీనివాస్,వట్టికొండ మల్లికార్జుజన రావు. యూసుఫ్, గోనే మణి, విజయ లక్ష్మి, వి మల్లికార్జన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన హనుమాన్ చాలిసా





**కొత్తగూడెం అక్టోబర్ 27 నవభూమి ప్రతినిధి:** హనుమాన్ చాలిసా విశ్వశాంతి విరాట్ పారాయణ. హనుమత్ సేవా సమితి, మాస్టర్ ఈకే సేవాసమితి ఆధ్వర్యంలో ఈకే విద్యాలయం ప్రాంగణం కొత్తగూడెం లో హనుమాన్ చాలీసా విరాట్ పారాయణ సుమారు 1000 మంది భక్తులతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో భక్తులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది. హనుమత్ ఉపాసకులు జె.చిరంజీవి రావు, జి .రవిచంద్ర, చలం, రవికాంత్, బిఎస్ఎన్ఎల్ రామచంద్రరావు, హనుమంతరావు, నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, ప్రముఖ న్యాయవాది జీవీకే మనోహర్, డీసీఎంఎస్ చైర్మన్ కోత్వాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు నాగసీతరాములు, బిజెపి జిల్లా అధ్యక్షులు రంగాకిరణ్, శివరాం జి,శివరామకృష్ణ ,డాక్టర్ విజయకుమార్, సత్యసాయి సేవాసమితి సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు పరామర్శించిన ఎమ్మెల్యే ఆదినారాయణ



**దమ్మపేట అక్టోబర్ 27 నవభూమి:** చంద్రుగొండ మండలం గానుగపాడు గ్రామంలో ఇటీవలే అకాలమరణం చెందిన పద్దం చంటి దశదిన కర్మలకు హాజరై వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అనంతరం అదే గ్రామంలో చెవుల పాపయ్య, దుర్గం వెంకటేశ్వరరావు అనారోగ్యంతో మరణించగా రెండు కుటుంబాలను మరణాలకు గల కారణాలు తెలుసుకొని పరామర్శించి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణపై
# ఎప్పటికప్పుడు జాగ్రత్తలను వివరిస్తున్నాం

- నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి






**ఖమ్మంనగరం, నవభూమి, అక్టోబర్ 27:** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలోని 16 సర్కిళ్ల వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాల నివారణ పై ఎప్పటికప్పుడు జాగ్రత్తలను వివరిస్తున్నామని సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగడం ఆందోళన కలుగుతుందని ఇవి ప్రధానంగా భద్రత పట్ల నిర్లక్ష్యం, అవగాహన లోపం వలన విద్యుత్ వినియోగదారుల గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల, నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు, మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించకపోవడం వలన విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఇందుకుగాను రైతులకు విద్యుత్ ప్రమాదల జాగ్రత్తలను తెలియపరచడానికి, రైతుల విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి విద్యుత్ అధికారుల పొలం బాట కార్యక్రమాన్నిచేపట్టామని, ఈ కార్యక్రమం పూర్తి సత్ఫలితాలు ఇస్తుందని అన్నారు. ఇందులో భాగంగా వదులుగా ఉన్న లైన్లు , ట్రాన్స్ఫార్మల గద్దెలు, వంగిన పోల్ లను మారుస్తున్నామని చెప్పారు. సరైన ఎర్తింగ్ ఉండేటట్లు తెలియపరుస్తున్నామన్నారు. ట్రాన్స్ఫార్మర్ల పైన టోల్ ఫ్రీ నంబర్ 1912 రాయిస్తున్నామని తెలిపారు. ఈ నెల చింతకాని మండలం లచ్చగూడెం గ్రామనకి చెందిన జి. ప్రసాద్ విద్యుదాఘాతం తో మరణించినందున అందుకు భాద్యులైన జూనియర్ లైన్ మెన్ ను ఖమ్మం ఎస్ఈ సస్పెండ్ చేశారని, అలాగే ఏ.ఈ పైన కూడా చర్యలు తీసుకున్నారన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి విధుల పట్ల జాగ్రత్త వ్యవహరించాలని, వినియోగదారులకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని, వారి సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. ఒక వేళా విధుల పట్ల అశ్రద్ధ వహించినట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సంస్థ పరంగా తీవ్ర చర్యలు ఎదురుకోవాల్సి వస్తుందని ఉద్ఘాటించారు. వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి నిబ్బద్దత్తో పనిచేస్తున్నామని అన్నారు. ఒక వేళ ఎటువంటి విద్యుత్ సమస్య ఏర్పడినా 1912 కి ఫోన్ చేయండి అని పేర్కొన్నారు. విద్యుత్ ఫిర్యాదుల కొరకే 24/7 టోల్ ఫ్రీ నంబర్ 18004250028 / 1912 అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే మీ విద్యుత్ బిల్లులో పొందుపరచబడిన సంబంధిత విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్, లైన్ మెన్ లకు ఫోన్ చేసి మీ సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు.

# అలంకారప్రాయంగా బాస్కెట్ బాల్ కోర్టు

- క్రీడాకారులకు లభించని ప్రోత్సాహం
- నామమాత్రంగా స్టేడియం నిర్వాహణ
- పట్టించుకోని అధికారులు..





**కల్లూరు, నవభూమి, అక్టోబర్ 27:** కల్లూరులో కోట్లాది రూపాయల హెచ్చించి ప్రభుత్వం నిర్మించిన మినీ స్టేడియం నిర్వహణ లోపంతో, నామమాత్రంగా ఉందంటూ మండల ప్రజల నుండి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివిధ క్రీడలలో క్రీడాకారులను ప్రోత్సహించి, వారి నైపుణ్యతను బట్టి క్రీడలలో వారిని తీర్చిదిద్ది, వెలికి తీసే ఆశయంతో నిర్మించిన స్టేడియంలో, ఆ దిశగా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు. సుమారు 15 నెలల క్రితం నిర్మించిన బాస్కెట్బాల్ కోర్టు, నిర్మించినప్పటి నుంచి తాళం వేసి అలంకారప్రాయంగా వదిలేశారు. అంతేకాక స్టేడియంలో పెరిగిన పిచ్చి మొక్కలు, చెత్తని ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో క్రిమి, కీటకాలతో ప్రమాద భరితంగా ఉందంటూ ఆరోపణలు వస్తున్నాయి. స్టేడియానికి సంబంధించిన సమాచారాన్ని సూచించే ఎలాంటి బోర్డులు స్టేడియం ఆవరణలో ఎక్కడ కనిపించకపోవడంతో, స్టేడియానికి వచ్చే ప్రజలకు కలిగే అవాంతరాలను, అసౌకర్యాలను ఎవరికి తెలియచేయాలో అర్థం కావడం లేదంటూ, స్టేడియానికి వచ్చే పలువురు అంటున్నారు. స్టేడియం నిర్మించి రెండు సంవత్సరాలు దాటినా ప్రజల ఒత్తిడి మేరకు గత నెల రోజుల క్రితం నుండి సాయంకాలం పూట చీకటి పడినప్పుడు లైట్లు వేస్తున్నారని, అవి కూడా అక్కడక్కడ వెలుగుతూ, మరికొన్ని వెలగటం లేదంటూ సాయంకాలం వాకింగ్ కు వచ్చే ప్రజలు మండిపడుతున్నారు. స్టేడియంలో మొక్కలు నాటాలని, ఆహ్లాదకరంగా స్టేడియాన్ని తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు. స్టేడియం నిర్వహణ గురించి, వాటి విధి విధానాలను అడిగి తెలుసుకునేందుకు, సంబంధిత అధికారికి పలుమార్లు ఫోన్ చేసినా, వాట్సాప్ ద్వారా సమాచారాన్ని అందించినా, స్పందించడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, మినీ స్టేడియం విధివిధానాలు కచ్చితంగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకొని క్రీడాకారులకు, ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా మార్పు తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు. అధికారులు స్పందించకపోతే, జిల్లా కలెక్టర్ దృష్టికి స్టేడియం నిర్వాహన గురించి, అమలయ్యే పనితీరు గురించి జిల్లా కలెక్టర్, శాసన సభ్యులకు ఫిర్యాదు చేస్తామని ప్రజలు హెచ్చరించారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత

**కురవి అక్టోబర్ 27 నవభూమి:** యువకులు స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకోవాలని కురవి ఎస్ఐ గండ్రతి సతీష్ అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసేందుకు ముఖ్యఅతిథిగా వచ్చినాయన ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు లేవండి, మేల్కోండి, గమ్యం చేరే వరకూ విశ్రమించకండి అన్న మాటలను యువత గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు, బలమే జీవితం, బలహీనతే మరణం. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం మనసులో ఉన్న యువత ఈ దేశానికి కావాలని వివేకానందుడు కోరుకున్నాడని ఈ సందర్భంగా తెలిపారు. క్రీడల పట్ల మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవచ్చని స్మార్ట్ ఫోన్ వినియోగం పెరిగిన క్రమంలో క్రీడలపై సైతం సమయం కేటాయించాలని దీంతో దేహదారుఢ్యం తో ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన సూచించారు. కాగా క్రీడలలో గెలిచిన కురవి- 11 టీం సభ్యులను ఆయన అభినందించారు వారికి మొదటి బహుమతులను అందజేసి అభినందనలు తెలిపారు. గెలుపు ఓటములను ఒకే స్థాయిలో చూడాలని ఓడిపోయినంత మాత్రాన సాధించలేనని భావనలు ఉండవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు చిత్తనూరు శ్రీనివాస్, కానిస్టేబుల్ ధరావత్ కాశిరాం, వెంకటయ్య బాస్కుల, టిఆర్ఎస్ నాయకులు భాజ నాగయ్య, కిన్నెర మల్లయ్య, యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## కదిలిన రెవిన్యూ యంత్రంగా

### నవభూమి ఎఫెక్ట్



**వెంకటాపురం నూగూర్ :- నవభూమి** నవభూమి కథనానికి వెంకటాపురం మండలం అంకన్న గూడెం 2 ఇసుక క్వారీపై పట్టించుకోని అధికార యంత్రాంగం భారీ యంత్రాలతో ఇసుక తీసేందుకు ముందస్తు ప్రణాళిక.. పర్యావరణ అనుమతులు ఎక్కడ.. గ్రామస్థుల పిర్యాదు పట్టించుకునేది ఎవరు అనే శీర్షికన ఆదివారం నవభూమి లో కథనం ప్రచురితమైంది. దీంతో ఇసుక రీచుల్లో జరుగుతున్న అక్రమ దందాపై అధికార యంత్రాంగం కదిలింది. వెంకటాపురం మండల తహసీల్దార్ లక్ష్మి రాజయ్య ఇసుక రీచ్ ను సందర్శించి తనిఖీ చేశారు. ఇసుక రీచ్ రహదారి నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావెల్స్ తొలకాలు జరిపితే వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్‌యస్‌లో చేరిక



**కురవి అక్టోబర్ 27 నవభూమి:** మండలంలోని బాల్యతండా గ్రామానికి చెందిన 10 కుటుంబాలు 50 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో లో చేరడం జరిగింది, ఆ పార్టీలో చేరిన వారికి రెడ్యానాయక్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు విసుగెత్తి లో చేరుతున్నట్లు వెల్లడించారు.నూతన గ్రామపంచాయతీ అయిన బాల్యతండాను సమిష్టి కృషితో అభివృద్ధి చేసుకోవాలని రెడ్యానాయక్ గారు కోరారు.పార్టీలో చేరిన వారు బాణోత్ ధర్మానాయక్, భూక్య రాములు,బాదావత్ కిషన్,భూక్య దేవుసింగ్,భూక్య రమేష్,భూక్య రవి,గుగులోతు హాథిరామ్,బాణోత్ శంకర్,భూక్య శంకర్,భూక్య రవి మరియు వారి కుటుంబ సభ్యులు చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి,బి.ఆర్. యస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, నేరడ గ్రామ మాజీ సర్పంచ్ గుండోజు శ్రీనివాస్, నేరడ గ్రామ బిఆర్.యస్ అధ్యక్షుడు మల్లెపాక మధు,యూత్ మండల ప్రధాన కార్యదర్శి జక్కుల సందీప్, బాల్య తండా నాయకులు జాటోతు కొండయ్య, బాణోత్ రాందాస్,భూక్య వెంకట్,భూక్య కొండయ్య,ధారవత్ శేఖర్,భూక్య చంద్రశేఖర్, బాదావత్ జలందర్,భూక్య గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడకూతుర్ల వివాహాలకు ఆర్థిక సాయం



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** మండలంలో కల్లేపల్లి గ్రామ పంచాయతీలోని ఫల్గుగుట్ట తండాకి చెందిన జాతవత్ హరిసింగ్ నాయక్ కూతురు సిరి వివాహానికి 10,000 రూపాయలు, అలాగే ముదిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ నందిగామ గ్రామనికి చెందిన కే. యాదయ్య కూతురు మంగ వివాహానికి మరో పది వేల రూపాయల ఆర్థిక సహాయంను ఆదివారం బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో రఘునందన్, రాంగోపాల్, పరమేష్, కిషన్, మున్య, మోహన్, హరీష్, రవి, బిచ్చు నాయక్, దశరథ్, బుచ్య మరియు తండా వాస్తవ్యులు భారాస పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ ఇంజనీర్‌ల సేవలు అమోఘం

- కొత్తగూడెం ఇంజనీర్లకు విశ్వేశ్వరయ్య ఎక్స్ లెన్స్ అవార్డులు ప్రధానం
- ఘనంగా సన్మానించి కొనియాడిన మదర్ ఫౌండేషన్
- పాల్గొన్న మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, న్యూమరాలజిస్ట్ దైవజ్ఞశర్మ







**కొత్తగూడెం అక్టోబర్ 27 నవభూమి జిల్లా బ్యూరో:** నీటి పారుదల శాఖ ఇంజనీర్ల సేవలు ప్రశంసనీయమని, వారి సేవలను ఎంతగా కొనియాడినా తక్కువే అని హైదరాబాద్ లోని మదర్ ఫౌండేషన్ అభిప్రాయం పడింది. కొత్తగూడెం ఇరిగేషన్ సర్కిల్ పరిధిలోని ముగ్గురు నీటి పారుదల శాఖ ఇంజనీర్ల ను ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా సన్మానించారు. కొత్తగూడెం ఎస్ఈ కార్యాలయంలోని డీఈఈ షేక్ ఇస్మాయిల్, ఇల్లెందు ఇరిగేషన్ డివిజన్ నెంబర్ 3 ఏఈఈ బొల్లెద్దు లక్ష్మయ్య, అశ్వారావుపేట ఇరిగేషన్ డివిజన్ నెంబర్ 2 ఏఈఈ వి.నాగార్జున సాగర్ లను ఘనంగా సన్మానించారు. విశ్వేశ్వరయ్య ఎక్స్ లెన్స్ అవార్డు లను అందజేసి గౌరవించారు. ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, న్యూమరాలజిస్ట్ దైవజ్ఞశర్మ, మదర్ ఫౌండేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి వెన్నెముక రైతులు అయితే, రైతులకు నీటి పారుదల శాఖ ఇంజనీర్లు వెన్నుముక లాంటి వారని కొనియాడారు. కొత్తగూడెం ఇరిగేషన్ సర్కిల్ లోని ఇంజనీర్లు ఇస్మాయిల్, లక్ష్మయ్య, సాగర్ లు తమ తమ విధుల్లో అందిస్తున్న సేవలను గుర్తించి అవార్డు అందజేసిన మదర్ ఫౌండేషన్ వారిని ముఖ్య అతిథులు అభినందించారు. తమకు జరిగిన సన్మానంతో తమకు ఇంకా బాధ్యతలు పెరిగాయని అవార్డులు అందుకున్న ఇంజనీర్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# చర్ల మండలంలో ఎడిఎంఎస్ ఈ బైక్స్ షోరూం ప్రారంభం




**చర్ల అక్టోబర్ 27 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బస్టాండ్ ప్రాంతం నుండి వెంకటాపురం వెళ్లే రహదారిలో ఏడిఎంఎస్ ఈ బైక్ నూతన షో రూమ్ ప్రారంభించారు. చర్ల పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని యజమాని అల్లం రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎడిఎంఎస్ షూటర్స్ శివాజీ మరియు శంకర్ లు విచ్చేసి వారి చేతుల మీదగా నూతన షో రూమ్ ని ప్రారంభించారు. అనంతరం రాబోయే రోజుల్లో ఈ బైక్స్ కి చాలా డిమాండ్ ఉందని, ఇప్పటివరకు ఈ బైక్స్ చాలామంది వినియోగించుకుంటున్నారని, ఎడిఎంఎస్ సుమారు 16 రాష్ట్రాలుగా విస్తరించి హైదరాబాద్ నగరంలో మ్యానుఫ్యాక్చరింగ్ తయారీ కేంద్రం ఉందని, కేంద్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన సర్టిఫికెట్స్ ఉన్నాయని తెలియజేశారు. ప్రజలు వ్యాపారస్తులు ఉద్యోగస్తులు ఎవ్వరు కూడా బ్యాటరీలు పేలుతాయని రిపేర్లు వస్తాయని మూఢనమ్మకాలు అయిన మాటలు నమ్మవద్దని, మూడు గంటలు చార్జింగ్ పెడితే పది రూపాయలు కరెంటు బిల్లు వస్తుంది, అలా మూడు గంటలు చార్జింగ్ తో 100 కిలోమీటర్ల నుండి 120 కిలోమీటర్లు ప్రయాణించవచ్చని తెలిపారు. ముఖ్యంగా రైతులకు సంబంధించిన బైక్స్ ఉద్యోగస్తులకు స్కూటర్స్ మరి ఎన్నో అంగులతో అన్ని రంగులలో ఈ బైక్స్ కలవు బ్యాటరీ వారంటీ సంవత్సరం కాలం ఉంటుందని అన్నారు. ఈ బైక్స్ కొనుగోలు చేయడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చని, ఫైనాన్స్ మరియు ఇన్సూరెన్స్ సౌకర్యం ఉందని, ఇండియా మొత్తంలో 16 రాష్ట్రాలు దిగ్విజయంగా ఏడిఎంఎస్ ఈ సంస్థ 2020 నుండి స్థాపించబడి విజయవంతంగా ముందుకు సాగుతుందని తెలిపారు. చర్ల వెంకటాపురం వాజేడు దుమ్ముగూడెం మండలాలకు ప్రజలకు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎడిఎంఎస్ ఈ బైక్ గొప్పతనాన్ని చాటి చెప్పాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడి ఎమ్మెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనిట్ సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి కరాటే బెల్ట్ పరీక్షలలో విద్యార్థుల ప్రతిభ

- నేటి సమాజంలో అమ్మాయిలకు కరాటే ఎంతో ముఖ్యం
- రెంజుకి షాటోఖాన్ స్పోర్ట్స్ కరాటే అఫ్ ఇండియా వ్యవస్థాపకులు మాస్టర్ నగేష్

**మెదక్ ప్రతినిధి నవభూమి-** నేటి సమాజంలో అమ్మాయిలకు కరాటే ఎంతో అవసరమని రెంజుకి షాటోకన్ స్పోర్ట్స్ కరాటే అఫ్ ఇండియా వ్యస్థాపకులు,కరాటే సీనియర్ మాస్టర్ నగేష్ అన్నారు. ఆదివారం మెదక్ పట్టణంలోని గుల్షన్ క్లబ్ లో రెంజుకి షాటోకన్ స్పోర్ట్స్ కరాటే అఫ్ ఇండియా ఆధ్వర్యంలో మెదక్ జిల్లాస్థాయి కరాటే బెల్ట్ పరీక్షలనునిర్వహించినట్లు కరాటే మాస్టర్ దినాకర్ పేర్కొన్నారు. ఈ బెల్ట్ పరీక్షలకు చీఫ్ ఎగ్జామినర్ గా రెంజుకి షాటోకన్ స్పోర్ట్స్ కరాటే అఫ్ ఇండియా వ్యస్థాపకులు,కరాటే సీనియర్ మాస్టర్ నగేష్,బెల్ట్ ఎగ్జామ్ కు అబ్జర్వర్స్ గా విద్యాసాగర్, మల్లేశంలు వ్యవహరించారు. ఈ కరాటే బెల్ట్ ఎగ్జామ్ లో వివిధ మండలాల నుండి సుమారు 80 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ బెల్ట్ ఎగ్జామ్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు పసుపు బెల్ట్ విభాగం లో :వేదశ్రీ, మెగావర్ష, మహస్వ, సాయి ఆరంజ్ బెల్ట్ వీభాగం లో :ధన్వి, అభి నందన్ ,గ్రీన్ బెల్ట్ విభాగం లో:విలసిని,మనస్వని, దివ్య, శివ సత్య, మోక్షిత్, సుఫియాన్ బ్లూ బెల్ట్ విభాగంలో : తణ్మయి, సుమఅయ్యా,అర్షద్, పర్పుల్ బెల్ట్ విభాగంలో: అర్షయా, చందన,బ్రౌన్ 4బెల్ట్ వీభాగంలో :సాయిచరణ్, ప్రణయ్, శ్రీనివాస్ రాజు,బ్రౌన్ 2బెల్ట్ వీభాగంలో :జయశ్రీ,శ్రీజ,పృథ్వీక, విహాన్, హానిష్క చారీ ,బ్రౌన్ 1బెల్ట్ విభాగంలో: సుహానిక, పృథ్వీక, యశ్వీత రాజ్, సాన్వీక, కార్తీక్ లు ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు, ఈ బెల్ట్ ఎగ్జామ్‌లో ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులను కరాటే మాస్టర్ నగేష్ మాస్టర్ గారు బెల్ట్స్ ప్రాధాన్యం చేశారు.ఈ సందర్భంగా మాస్టర్ నగేష్ మాట్లాడుతూ నేటి సమాజం లో కరాటే నేర్చుకోవడంఅమ్మాయిలకు ఎంతో అవసరం ఉన్నది అదేవిధంగా కరాటే %ంస్త్రటఱ%,ఎస్ జిఎఫ్ఐ యూనివర్సిటీ, ఆసియ, ఓలంపిక్ లో కూడా కరాటే ఉన్నదని వారు గుర్తు చేశారు.